## గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ సురేష్ కుమార్ కైత్

## క్రిమినల్ అప్పీలు సంఖ్య:395/2016

**తీర్పు:**

అప్పీలుదారు–స్టేట్ తరపున ఎవరూ హాజరు కాలేదు .దాని అర్ధమేమిటంటే ఈ విషయములో ముందుకు సాగుటకు అప్పీలుదారుకు ఎటువంటి సూచనలు ఇవ్వబడలేదు.

2. ప్రస్తుత అప్పీలును కృష్ణలంక పోలీసు స్టేషన్, విజయవాడ, క్రిమినల్ ఎం.పి.నెం.1255/2015 లోని క్రైమ్ నెంబర్లు.486 మరియు 488/2014 లో తేదీ.12-02-2016 నాడు జారీ చేసిన ఉత్తర్వును అప్పీలుదారుడు –స్టేట్ ఎదుర్కొనుటకు దాఖలు చేయబడెను. దానిలో మెట్రో పాలిటన్ సెషన్స్ జడ్జి, విజయవాడ వారి ఆరవ ప్రతివాది–బ్యాంక్, విక్రయమును నిర్వహించవలెననియూ, అట్టి పైకము మొత్తమును తేదీ.31-03-2016 వరకు కోర్టులో జమ చేసి ఉంచవలెననియూ, ఆదేశించిరి.అటు తరువాత, వేలమును నిర్వహించి, కేసులోని వాహనమును వేరే వారికి విక్రయించి, రూ.2,96,000/- ల సొమ్మును దిగువ కోర్టులో జమచేసిరి.

3. అమ్మకపు సొమ్మును అప్పీలుదారుని పేరున జమచేసి, తగిన ఉపశమనమును, కలిగించవలెనని ఈ కేసులోని అప్పీలుదారు మనవి చేసెను. అమ్మకపు సొమ్ము కేసు యొక్క అస్థికి సంబంధించినదని చెప్పబడినది. ఆరవ ప్రతివాది హక్కుగా చెప్పిన దానిని పరిశీలించి, కోర్టు వారు తగిన ఉత్తర్వును జారీ చేసేదరు. అయిననూ, ఆ పైకమును దిగువ కోర్టులో జమచేయవలెనని ఆదేశించిరి.

4. ఆరవ ప్రతివాది–బ్యాంక్ తరపు న్యాయవాది ఈ విధముగా మనవి చేసెను. వేలం పాట యొక్క పైకము ముందుగానే బ్యాంక్ వారికి అందచేయబడి కోర్టులో జమచేయబడెను. అయిననూ, వేలం ద్వారా కొనుకొన్న వ్యక్తికి, ఈ కోర్టు వారు తేదీ.03-06-2016 నాడు జారీ చేసిన మధ్యంతర ఊత్తర్వు వలన కారును విడుదల చేయలేదు.

5. కోర్టు వారు వాహనమును వేలం వేయాలని ఆదేశమియగా, ఆరవ ప్రతివాది అట్టి ఆదేశమును అనుసరించినందున, వేలం యొక్క కొనుగోలుదారుడు నుండి పైకము అందుకొని, కోర్టులో జమచేసిననూ, వేలం యొక్క కొనుగోలుదారునకు కారును విడుదల చేయకపోవుట న్యాయబద్దము కాదు.

6. పై విషయము దృష్ట్యా, ప్రస్తుత అప్పీలులో ఎలాంటి యోగ్యత కనబడలేదు. ఆ ప్రకారమే అట్టి అప్పీలును కొట్టివేయడమైనది.

7. అప్పీలులో జారీ చేసిన తీర్పు దృష్ట్యా, క్రిమినల్ అప్పీలు ఎం.పి.నెం.1022/2016 చెల్లదు. కావున ఆ ప్రకారమే, అట్టి అప్పీలును కొట్టివేయడ మైనది.ఈ అప్పీలుకు సంబంధించిన ఇతర పిటిషన్లు వేచియుంటే, అవి కూడా ముగించబడెను.

**సురేష్ కుమార్ కైత్, న్యాయమూర్తి**

తేదీ.23-12-2016